నేనె వ్రాసిన కథలు

అందే నారాయణస్వామి

కృష్ణమూర్తికీ, రాఘవయ్యకూ ఇద్దరిమధ్య వసారాకత్తు గోడదగ్గర తగాదా వచ్చింది. మాటలు ముదిరి చేతులు కలిసేదాకా వస్తే అక్కడ చేరిన నలుగురూ ఇద్దర్నీ విడదీశారు.

ఆ మర్నాడు ఉదయం కృష్ణమూర్తి ఇంటి వసారాలో కూర్చుని, నిన్న రాఘవయ్యకూ తనకూ జరిగిన తగాదానుగురించి తలపోసుకుంటూ వుండగా రంగయ్య వచ్చాడు. కృష్ణమూర్తి రంగయ్యనుచూసి ఆశ్చర్యపోయ్యాడు. రంగయ్య తన ఇంటికి రావడం తన కళ్ళను తాను నమ్మలేకపోయ్యాడు. రంగయ్యకూ, తనకూ విరోధం. ఒక విషయంలో రంగయ్య తనమీద కత్తుర్యం పూని, రెండు మూడేళ్ళనించి తనతో మాట్లాడటం మానివేశాడు. రంగయ్యమీద తనకేమీ విరోధంలేదు. ఆ మధ్య రంగయ్య బజారునుంచి వస్తుంటే కృష్ణమూర్తి పలకరించినా అతడు పలక్కుండా వెళ్ళిపోయ్యాడు అదివరకు ఇద్దరూ ఎంతో సన్నిహితులు; చాలా స్నేహంగా వుండేవాళ్ళు. అసలు ఈ విరోధానికి కారణం యేమిటంటే కృష్ణమూర్తి ఒక కేసులో రంగయ్యమీద వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చాడు. కృష్ణమూర్తి రంగయ్యమీది ద్వేషంచేత అట్లా చెప్పలేదు; అతడు కోర్టులో నిజం చెప్పాడు. అది అతణ్ణి దెబ్బకొట్టింది. అదే రంగయ్య విరోధానికి కారణం. అప్పటినుంచి రంగయ్య కృష్ణమూర్తితో మాటాడటం మానివేశాడు. తర్వాత కృష్ణమూర్తి రంగయ్యతో విరోధం తెచ్చిపెట్టకున్నందుకు పశ్చాత్తాపపడ్డాడు.

నిజం నిలకడమీదగాని తెలియదు. రంగయ్య నిజాన్ని గ్రహించి తన తప్పు తాను సవరించుకొని, ఇప్పుడు తన ఇంటికి వచ్చాడు అని కృష్ణమూర్తి మనసులో అనుకుని వచ్చిన రంగయ్యను ఆప్యాయంగా పలకరించి కుర్చీలో కూర్చుండబెట్టిన మీదట "మీ చెల్లెల్ని అత్తవారింటికి పంపావా కృష్ణమూర్తీ?" అని అడిగాడు రంగయ్య.

"పంపేశా రంగయ్యన్నా! అదో ముదనష్టం సంబంధం దొరికింది కుర్రవాడు మంచివాడు కాదు. అకోయగోకోయగా తిరిగే తకం. మొన్న మారువచ్చి అమ్మాయిని తీసుకెళ్ళాడు" అని చెప్పాడు కృష్ణమూర్తి.

"ఇంతకీ రాసిపెట్టి వున్నదాన్ని ఎవరు తప్పించగలరులే! మేమూ ఒక సంబంధం చేసి అఘోరిస్తున్నాం. యెక్కువ కట్నాలు పెట్టలేక ఏదో సంబంధం దొరికిందిగదా అని మా రెండోపిల్లనిఇచ్చిచేస్తే వాళ్ళతో నానా అవస్థలూ పడుతున్నాం యెందుకులే చెప్పుకోవడం!" క్షణం ఆగి "అయితే నువ్వూ, రాఘవయ్యా హోరాహోరీ పోట్లాడుకున్నారటగా?" అని అడిగాడు రంగయ్య.

"అవును రంగయ్యన్నా వాడికెంపోయ్యే కాలం వచ్చిందో. వాళ్ళకూ, మాకూ మధ్య గోడ కట్టినప్పుడు మా వైపు జానెడు పెచిలుకు స్థలం కలుపుకుని పునాదులు తీశారు అదేమంటే పోట్లాటకు వచ్చాడు" అని చెప్పాడు కృష్ణమూర్తి.

"అంతా విన్నాను కలిసేస్థలం జానెడు కానీ, బెత్తెడు కానీ మళ్ళా రమ్మంటేవస్తుందా? స్థలం యెంత విలువైంది? వెయ్యి వరహాలు పెటినా పోయినస్థలం మళ్లా దొరుకుతుందా? సామ్యం పోయి శనీ పట్టినట్టు అతగాడు నిన్ను నానామాటలూ అన్నాడటగా?" అని అడిగాడు రంగయ్య

నిజానికి కృష్ణమూర్తి,రాఘవయ్య ఇద్దరూ సమంగా అనుకున్నా రంగయ్య అడిగిన ప్రశ్నకు కృష్ణమూర్తి రెచ్చిపోయి "వాడి నోటికి హద్దాపద్దా రంగయ్యన్నా వాడి యిష్టం వచ్చినట్లల్లా కూశాడు" అన్నాడు ఉద్రేకంతో.

"వాడికి కళ్ళు నెత్తిమీదకొచ్చినై ఏమి చూసుకునో ఈ అహంకారం" అన్నాడు రంగయ్య.

"తిట్టడమేమిటి రంగయ్యన్నా, కొట్టానికి మీదిమీదికి వచ్చాడు" అన్నాడు కృష్ణమూర్తి.

"నువ్వు మంచివాడివి కాబట్టి సరిపోయింది నువ్వు తలుచుకుంటే నీకింద వాడు యెంతమనిషి!" అన్నాడు రంగయ్య.

"వాడంటే ఓలెక్కా నాకు గుణంగాడిదా ఒకటవుతుందని వూరుకున్నా గాని" అన్నాడు కృష్ణమూర్తి.

"వాడు నిన్నన్న మాటలూ, అవీ విని వుండబట్టలేక పోయ్యానంటే నమ్ము కృష్ణమూర్తీ! కాలు ఇంటిదగ్గర నిలవలేదు" అన్నాడు రంగయ్య.

"నామీద మీకుగలదయకు నిదర్శనంఅది" అన్నాడు కృష్ణమూర్తి.

"ఏమి నిదర్శనం ఏమిటో! వట్టివట్టి మాటల వల్ల ఏంలాభం: మళ్ళా నీస్థలం నీకు కలిసిన రోజున సంతోషిద్దాం" అన్నాడు రంగయ్య.

"పునాదులేకా లేస్తున్నవి ఇప్పుడేమిటి దారి రంగయ్యన్నా?" అని అడిగాడు కృష్ణమూర్తి.

"దారికేం మంచిదారే వున్నది. సివిల్, క్రిమినల్ రెండు చర్యలూ [illegible] నాబోటివాడైనట్లయితే ఇప్పటి [illegible] స్థలం ఆక్రమణచేసినందుకు దావా [illegible] నందుకు భార్యతగిలించి వాడిరోగం [illegible] వాడే. స్థలం పోతూవుంటే యెవరు మాత్రం వూరుకుంటారు?" అన్నాడు రంగయ్య.

"నేనుమాత్రం వూరుకుంటానా రంగయ్యన్నా! వాడి యెముకలు యేరను? స్థలం కలుపుకుందిగాకుండా పైగా తిడతాడా! వీల్లేదు వదిలిపెడతానని అనుకోవద్దు" అని ఉద్రేకంతో అన్నాడు కృష్ణమూర్తి.

పురెక్కించి చక్కా వెళ్ళిపోయ్యాడు రంగయ్య. కృష్ణమూర్తికి, రాఘవయ్య స్థలం కలుపుకున్నాడన్న విచారంకంటే అందుమూలకంగా మళ్ళీ రంగయ్య ప్రాపకం కలిగినందుకు యెన్నోరెట్లు సంతోషదాయకంగా వుంది. రంగయ్య అకాయ గోకాయ మనిషి కాడు. గ్రామంలోని పెద్దమనుషుల్లో ఒకడు. మాట పొందలవున్నవాడు. అతను పూనుకున్నాడంటే ఏ సహాయమైనా చేసిపెట్టగలడు. ఇట్వాళ తలవని తలంపుగా రంగయ్య ప్రాపకం కలగడం ఎంత అదృష్టం అని పొంగిపోయింది కృష్ణమూర్తిహృదయం.

తర్వాత నాలుగు రోజులకు రంగయ్య ఉదయానే తనయింటి వసారాలో కుర్చీలో కూర్చున్నాడు. ఇంటిముందు ఖాళీస్థలంలో కట్టివేసిన గేదె పడుకుని నిశ్చింతగా నెమరు వేస్తున్నది. సూర్యకిరణాలు చెట్ల సందుల్లోనించి వసారాలో పడుతున్నవి. రంగయ్య కుర్చీలో కూర్చుని ఒక విషయాన్ని గురించి దీర్ఘంగా ఆలోచిస్తున్నా

రాఘవయ్యకూ, రంగయ్య అల్లుడికి దావా జరుగుతున్నది. రాఘవయ్యకు రంగయ్య అల్లుడు బాకీ. దాదాపు మూడేళ్ళక్రితం ఇద్దరూ కలసి జాయింటుగాచేసిన వ్యాపారం తాలూకు బకాయిపడిన నాలుగు వందలకు రాఘవయ్యకు రంగయ్య అల్లుడు ప్రోనోటు వ్రాసియిచ్చాడు. ఆ నోటుకు

★ తేనెపూసిన కత్తులు ★

వాయిదా లేకపోవడంవల్ల రాఘవయ్య వడ్డీతో సహా దావా వేశాడు. దావా నోటీసులు వచ్చినతరవాత రంగయ్య రాఘవయ్య దగ్గరకువెళ్లి నోటుబాకీ పరిష్కారం చేసుకోమని అడగ్గా రంగయ్య అల్లుడు ఆ సిపరుడు కావడంవల్ల, తన బాకీ దమ్మిడీలతో వచ్చే అవకాశం వున్నందున రాఘవయ్య బాకీ తగ్గించి తీసుకోడానికి ఒప్పుకోలేదు. అందులో రాఘవయ్య ధనవంతుడేమీ కాదు లేకుతింటూ మర్యాదగా బ్రతుకుతున్నవాడు. రంగయ్య తన మేనల్లుడికే కూతురిని యిచ్చాడు. మేనల్లుడిది ఆ గ్రామమే. మేనల్లుడికి కోర్టు వ్యవహారాలేమీ తెలియవని ఆ భారమంతా తానే వహించి దావాలో అలుడి తరఫున తానే పని చేస్తున్నాడు. బాకీ రొఖ్ఖ పూర్వకంగా యిచ్చిందికాదని రంగయ్య అల్లుడిచేత కోర్టులో అన్సరు పెట్టించాడుగానీ చేతులారా వ్రాసియిచ్చిన ప్రోనోటు చెల్లకుండా ఎక్కడికిపోతుంది? తమ అన్సరు నిలవదని రంగయ్యకు తెలుసు. డిక్రీ అయిందంటే అమలు జరిపి కోర్టుద్వారా దమ్మిడీలతో సహా రాబట్టుకోగలడు. డిక్రీ కాకముందే బాకీ పరిష్కారం అయ్యేమార్గం యేమిటా అని అతని ఆలోచన.

అట్లా ఆలోచిస్తున్న రంగయ్యకు వీధిలో వెళ్ళుతున్న వో వ్యక్తి గుమ్మంగుండా కనిపించగా రంగయ్య చివాలున లేచి "తిరపతయ్యా! తిరపతయ్యా!" అని కేక వేశాడు. తిరపతయ్య లోనికివచ్చి రంగయ్య వరసను కుర్చీలో కూర్చున్నాడు. తిరపతయ్య రాఘవయ్య తమ్ముడు.

రంగయ్య "ఎందాకా బయలుదేరావు తిరపతయ్యా?" అని లాంఛనంగా అడగ్గా అతడు "ఇక్కడికే నండి" అని ముక్తసరిగా జవాబు చెప్పాడు.

రంగయ్య ఇక ఉపక్రమించాడు, "మొన్న మీ వాడికీ, కృష్ణమూర్తికీ గోడ దగ్గర తగాదా జరిగిందటగా?" అని అడిగాడు రంగయ్య.

"అవునండి జరిగిందట నేను వూళ్ళో లేను" అన్నాడు తిరపతయ్య.

"ఇద్దరికీ బాగా ముదిరిందట! హోరాహోరీ పోట్లాడుకున్నారట! చేతులుకూడా కలిసినయ్యట!" అన్నాడు రంగయ్య.

"అట్లాగా!" అన్నాడు తిరుపతయ్య.

"చెప్పొద్దూ! కృష్ణమూర్తి మీ అన్న మీద దండెత్తాడు. అతణ్ని తిట్టి కొట్టినందుకు ఛార్జీ, స్థలం ఆక్రమణ చేసినందుకు దావా రెండూ వేశాడు. అతనికి బలమైన సాక్ష్యం వున్నది. ఇదంతా నాకేం తెలుసు? మొన్న కృష్ణమూర్తి నన్ను పిలుపించుకుని ఈ కథంతా చెప్పి నా రెండు చేతులు పట్టుకుని ఈ విషయంలో తనకు సహాయం చెయ్యమని కోరాడు. అతని ఉద్రేకం, అతని పట్టుదల చూస్తే చాలావరకు పొయ్యేటట్టు కనిపించాడు. అతనికి దిటమైన చేతులు కుమ్మక్కు కూడా వున్నది. ఇంతకీ ఇదంతా నీతో యెందుకు చెపుతున్నానంటే! ఒక వ్యక్తికి అపకారం జరుగుతుందంటే చూసి సహించే ఘటం కాదు నాది! ఇద్దరిమధ్యా చేరి అటు నాలుగు ఇటు నాలుగు పుల్లలు వేసి తగాదా పెంచేబాపతు కాదు మనది! మీ అన్నయ్యతో జాగ్రత్తగా మసులుకోమని నేను చెప్పినట్టుగా చెప్పు. ఒక్కడిబాగేం బాగు? అంతా బాగుండాలి" అని రంగయ్య చెప్పగా "సరే మా అన్నయ్యతో చెపుతాలేండి" అంటూ తిరుపతయ్య వెళ్ళిపొయ్యాడు.

ఆ సాయంత్రం రంగయ్య ఇంటి వసారాలో కూర్చుని యేదో కాగితాలు చూసుకుంటూవుండగా రాఘవయ్య వచ్చాడు. రాఘవయ్య రావడంచూచి రంగయ్య తన పాచిక పారినందుకు లోలోన ఉప్పొంగిపొయ్యాడు. ఇద్దరూ అదివరకు మాట్లాడుకునేవాళ్లేగానీ దావా జరుగుతున్నప్పటినుంచి మాటాడడం మానివేశారు. వచ్చిన రాఘవయ్యను రంగయ్య సగౌరవంగా ఆహ్వానించి కూర్చోమన్నాడు. రాఘవయ్య కుర్చీలో కూర్చుని "చూశారా రంగయ్యగారు! కృష్ణమూర్తిగాడి దుర్మార్గం? మేము గోడ కట్టుకుంటూవుంటే తన స్థలం కలుపుకున్నామని నానా మాటలూ అని పైగా కొరకొచ్చాడట! మా తిరపతయ్య చెప్పింది కాకుండా ఈ సంగతి అదివరకే విన్నాను. ఎందుకు పుట్టిందో ఈ బుద్ధి! తాను దగ్గరవుండి కట్టినగోడ పగలకొట్టేస్తాడట. గోడ పగలకొట్టడం వాడితరమవుతుందా? నా గొంతులో వూపిరి వుండగా ఆపని చెయ్యలేడు. వాడికి పొయ్యేకాలం వచ్చింది. అందుకే ఈ బుద్ధులు! ఈ విషయంలో మీరు నాకు కాస్త సహాయంగా నిలబడాలి" అని చెప్పాడు రాఘవయ్య.

"మొన్న కృష్ణమూర్తి నన్ను తన ఇంటికి పిలిపించుకుని కథంతా చెప్పి తనకు సహాయం చెయ్యవలసిందని నా రెండుచేతులు పట్టుకున్నాడు. అతడు ముందుగానే అన్ని ప్రయత్నాలు చేస్తున్నాడు!" అన్నాడు రంగయ్య.

"తగాదాకు కూర్చున్నవాడు ఎందుకు చెయ్యడూ? అట్లా కాదు మీరు న్యాయం విచారించాలి. అక్రమానికి యెవరు కూర్చున్నారో నిజం తెలుసుకోవాలి. మీ అల్లుడి బాకీకూడా మనం యేదో విధంగా పరిష్కారం చేసుకుందాం. మీరు నాతట్టు నిలబడాలి. మీరు దేవుడంటివారు. లేకపోతే మా తమ్ముడిచేత నాకెందుకు కబురుచేస్తారు? అన్నాడు రాఘవయ్య.

రంగయ్య నవ్వి ఇదిగో రాఘవయ్యా! అటూ ఇటూ చేరి అటు నాలుగు పుల్లలు ఇటు నాలుగు పుల్లలు వేసి, తగాదా పెంచే బాపతుకాదు మనది. కోర్టుకెక్కేవాళ్లను చూస్తే నాకు తగని రోత. అందుకనే మీ తమ్ముడిచేత నీకు కబురుచేశాను. పట్టుదలలు పెట్టుకుంటే మీరిద్దరూ చెడిపోతారు. నేను చెప్పేదేమిటంటే ఇద్దరూ రాజీ చేసుకోండి. నా సర్వశక్తులూ వినియోగించి మీ ఇద్దరికీ రాజీ చెయ్యడానికి ప్రయత్నిస్తాను. నేను చెపితే ఈ వూళ్లో కాదనేవాళ్ళెవరు! కృష్ణమూర్తి ఇంత భీంకారాలు తీస్తున్నా

శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30

స్కూలుకు ఇన్స్పెక్టరుగారు వచ్చారు. టీచరు ప్రశ్నలతో సహా జవాబు చెపుతూ పిల్లల్ని ప్రశ్నిస్తున్నాడు. పిల్లలు వెంటనే సమాధానం చెబుతున్నారు.

"మన వూరి పెద్ద ఎవరు? మునసబుగారి అబ్బాయి! నువ్వు చెప్పు?"

"మా అమ్మ"

"మీ అమ్మ ఏమిటి?" ప్రశ్నించారు ఇన్స్పెక్టరుగారు.

"వూరు అంతటకి మానాన్న పేరు చెబితే హడలు. కాని మానాన్నకు మా అమ్మపేరు చెబితే!!!"

★

—బోసుబాబు]

నేను చెపితే యెందుకు వినడో చూస్తాను. అయితే కోర్టువాళ్ళనుమాత్రం కోతని ముందే చెప్పాకదు. మా అల్లుడూ నువ్వూ ఇద్దరూ కలిసి కోర్టువాళ్ళను బాగు చెయ్యడం దేనికి? అదికూడా పరిష్కారం చేసుకోండి. మన కంటబడ్డ యెటువంటి తగాదా అయినా ఇక్కడే పరిష్కారం కావలసిందే! చెప్పాడూ మా అల్లుణ్ణి గురించే నాకు విచారం. అతగాడి సంసారం ఈ మధ్య లోటుకుపడ్డది. పైకి డంబాచారంగావున్నా లోగుట్టు యెవరికి తెలుస్తుంది?" అన్నాడు రంగయ్య. అల్లుడి పరిస్థితులు బాగున్నా రంగయ్య తన లౌకిక జ్ఞానాన్ని వుపయోగించి రాఘవయ్య యెదట అలా చెప్పాడు.

రాఘవయ్య రంగయ్యను పొగడుతూ సంతోషంగా వెళ్ళిపోయ్యాడు.

ఆ మూడవరోజున రంగయ్య అల్లుడి బాకీ పరిష్కారంతోపాటు, కృష్ణమూర్తి రాఘవయ్యల వ్యవహారంకూడా రాజీ అయిపోయింది. దీనితో ఎటువంటి వ్యవహారాలయినా అంతలో పరిష్కారంచేస్తాడనీ, ధర్మరాజనీ గ్రామంలో రంగయ్య వాసి పెరిగింది.

తర్వాత దాదాపు రెండు మాసాలకు ఒక నాటి ఉదయానే రంగయ్య పొలం వెళ్ళి వచ్చి అతివృష్టివల్ల పొలాల్లో నీరు నిలిచి పైరు మునిగిపోవడంవల్ల ఈ సంవత్సరం పంట యెట్లానా అన్న విచారంలో వసారాలో కుర్చీలో కూర్చుని వుండగా అల్లుడు వచ్చి "విన్నావా మామయ్యా కృష్ణమూర్తి చెల్లెలు ఇంట్లో ఉరిపోసుకుని చచ్చిపోయిందట! వాళ్ళ యింటిముందు జనం మూగారు" అని చెప్పాడు.

ఆమాట వినేసరికి విచారంలో వున్న రంగయ్య ముఖం వికాసవంతమైంది. "అట్లాగా! చిక్కాడు! ఈ దెబ్బలో వాడి అంతు కనుక్కోవాలి" తనలో తాను అనుకున్నట్టు అన్నాడు.

ఈ వార్త వినగానే రంగయ్య యెంతో విచారపడి కృష్ణమూర్తిని ఓదార్చడానికి వెళతాడని తలచిన అల్లుడు రంగయ్య అన్న మాటలకు విస్తుపోయి ఒకవేళ యెవరని భావించాడో అనుకుని "రాఘవయ్య ఇంటి పరపన వున్న మన కృష్ణమూర్తి మామయ్యా" అని మళ్ళా చెప్పాడు.

"అవును వాడేరా! దుర్మార్గుడు! లోగడ మనకు వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి యెటువంటి దెబ్బ కొట్టాడు! మొన్న వాణ్ణి కలుపుకున్నామంటే ఒక కార్యం సాధించటానికి కలుపుకోవలసి కలుపుకున్నాం. వాడు మనకు చేసిన అపకారం యెక్కడికి పోయింది? దుర్మార్గుడికి సమయం వచ్చినప్పుడే తగిన శాస్తి చెయ్యాలి!" అంటూ రంగయ్య లోనికి వెళ్ళి చొక్కా, ఉత్తరీయం వేసుకుని వడివడిగా వీధిలోకి వెళ్ళిపోయ్యాడు. ★



అతను 'సాన్ఫొరైజ్‌డ్' లేబిలు చూచి బట్టను కొని ఉంటే బాగుండేది!

దుస్తులు కుంగిపోయే బాధను తప్పించుకోండి! మీరు నూలు బట్టలు లేక కుట్టి తయారుగా ఉన్న దుస్తులను కొనునపుడు వాటి మీద 'సాన్ఫొరైజ్‌డ్' ('Sanforized') లేబిలును చూడాలని తప్పక జ్ఞాపకముంచుకోండి. 'సాన్ఫొరైజ్‌డ్' లేబిలుగల బట్టలతో కుట్టిన దుస్తులు చాల సార్లు ఉతికినా కూడ చాలనట్లుగా ఎన్నటికీ కుంగవని మీరు నమ్మవచ్చును!

లేబిలు మీద 'సాన్ఫొరైజ్‌డ్' గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ కుంగవు!

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫొరైజ్‌డ్' అనే ట్రేడు మార్కునకు అధికారులైన క్లూయెట్, పీబాడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లుగా కుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడ్ మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 95 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2.